మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

శుక్రవారం 24, జనవరి 2025



తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా "సంక్రాంతి సందడి"

తిరుపతి : తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో కువైట్‌లోని అబ్బాసియాలోని ఇండియన్ సెంట్రల్ స్కూల్‌లో "సంక్రాంతి సందడి" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఇది తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రదర్శిస్తుంది. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ ములుక్ (ఐఎఫ్ఎస్, డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్, భారత రాయబార కార్యాలయం, కువైట్), మానస్ రాజ్ పటేల్ (ఐఎఫ్ఎస్, ఫస్ట్ సెక్రటరీ, కమ్యూనిటీ వెల్ఫేర్ %డ% లేబర్) లు గౌరవప్రదంగా హాజరయ్యారు. వారు ఈ కార్యక్రమ ప్రాముఖ్యతను, వైభవాన్ని అక్కడ ప్రజలకు తెలియజేశారు. ప్రఖ్యాత నేపథ్య గాయని కుమారి ఉమనేహా, ప్రముఖ జానపద కళాకారిణి "పల్సర్ బైక్ రమణ" తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం సాంస్కృతిక చైతన్యంతో నిండిపోయింది, భోగి మంటలు, కోడి పందాలు, కర్రసాము, చెక్కభజన వంటి సాంప్రదాయ కార్యకలాపాలతో పాటు మహిళల కోలాటం, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు మరియు పిల్లల ఆహ్లాదకరమైన సంగీత నృత్యాలు అందరికీ ఆనందం మరియు పండుగ ఉత్సాహాన్ని కలిగిస్తాయి. తెలుగు గ్రామాల నుండి సాంప్రదాయ సంక్రాంతి కార్నివాల్

యొక్క స్ఫూర్తిని సంగ్రహించడానికి, టికెఎస్ సాంస్కృతిక స్టాళ్లను కూడా ఏర్పాటు చేసింది, ఇది హాజరైన వారికి ప్రామాణికమైన మరియు లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయంగా మరియు అద్భుతంగా విజయవంతం చేయడంలో అమూల్యమైన సహకారం అందించిన అంకితభావంతో కూడిన వాలంటీర్లు, వార్షిక స్పాన్సర్లు (అల్ముల్లా ఎక్స్ఛేంజ్, టీవీఎస్ కార్గో %డ% ట్రావెల్స్, సిటీ క్లినిక్, మలబార్ డైమండ్ %డ% గోల్డ్ జ్యువెలర్స్), నైపుణ్యం కలిగిన కొరియోగ్రాఫర్లు, ఉత్సాహభరితమైన స్టాల్ విక్రేతలు మరియు హాజరైన వారందరికీ తెలుగు కళా సమితి అధ్యక్షుడు శ్రీ కృష్ణం రాజు దొమ్మరాజు, వైస్ ప్రెసిడెంట్ రెడ్డి ప్రసాద్ ,జనరల్ సెక్రెటరీ గుణం శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సురక్ష డెవలపర్స్ ఎండీ వంశీకృష్ణ రెడ్డి, మను విష్ణు పైన్ సర్వ్ శ్రీకాంత్ రెడ్డి,సింధు క్యాండోర్ ఇంటర్నేషనల్ స్కూల్ తిరుపతి , సంపంగి గ్రూప్ కంపెనీస్ హైదరాబాద్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తిరుమలలో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

తిరుమల,జనవరి 23,మనం న్యూస్: తిరుపతి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మన్నారు సుగుణమ్మ ఆదేశాల మేరకు, తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం, తిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుద్దల రాజు యాదవ్ ఆధ్వర్యంలో తిరుమలలో ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు ఐటి శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న అఖిలాండం వద్ద 511 కొబ్బరికాయలను కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కోబ్బరి మొక్కులతో పాటుగా 3 కేజీల కర్పూరాన్ని కూడా స్వామి వారికి సమర్పించారు. ఈ

కార్యక్రమం అనంతరం తిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుద్దల రాజు యాదవ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శ్రీవారి ఆలయం అఖిలాండం వద్ద 511 కొబ్బరికాయలను కొట్టి మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 లక్ష్యం అమలుపరచడానికి పగలనక రాత్రనక శ్రమిస్తున్నటువంటి మంత్రి నారా లోకేష్ కు ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను వేంకటేశ్వర స్వామీ వరంగా ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి డబ్ల్యూ.కె. శివ షణ్ముగం, టీడీపీ సీనియర్ నాయకులు, మరియు కమిటీ సభ్యులు, మహిళా కార్యకర్తలు, తెలుగు యువత స్థానికులు మరియు వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

రుయా ఆసుపత్రి వైద్యులు రక్తదానం

రుయా ఆస్పత్రి రక్త నిధి శిబిరంలో నేషనల్ మెడికో ఆర్గనైజేషన్, ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి యూనిట్, డాక్టర్ రవిశంకర్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన సందర్భంగా రుయా ఆసుపత్రి లో పేద రోగుల కొరకు, ఆపరేషన్ సమయాలలో రోగులకు రక్తం అవసరం అవుతుంది ,కనుక అలాంటి సమయాలలో పేద రోగులకు రక్తం అందించడం ఎంతైనా అవసరం ఉంటుందని గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన సందర్భంగా దాదాపు 30 మంది వైద్యులు,యు జి,పీజీ వైద్య విద్యార్థులు, రక్త దానం చేయడం జరిగినదిలి. వీరు పేదల కొరకు ఎప్పుడైనా రక్తం అందించడానికి అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా రక్త దాతలు

తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ రోజారమణి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హరిబాబుయాదవ్, రుయా ఆస్పత్రి ఏ.ఆర్.ఎం.ఓ. డాక్టర్

హరికృష్ణ, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డాక్టర్ పరమేశ్వర్ బాబు, డాక్టర్ శరత్ చంద్ర, బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డాక్టర్ హరిత, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

అధికార టిడిపి నేతల బరితెగింపు

వీధి రహదారులను సైతం ఆక్రమిస్తున్న వైనం

స్థానిక జనం వీధుల్లో తిరగలేని విధంగా రోడ్లు తవ్వేసిన అధికారులు పట్టించుకోరా?

సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పాటూరు వెంకటరత్నం విమర్శ

ఆక్రమణలు తొలగించాలని డిమాండ్

తిరుపతి నగరంలోని ఖాదీ కాలనీ సమీపంలోని ద్వారకా నగర్ లో గీతాంజలి స్కూల్ పక్కన ఉన్న వివాదాస్పద స్థలం సొంతం చేసుకోవడానికి అధికారి టిడిపి నేతలు వీధి రహదారుల స్థలాన్ని సైతం ఆక్రమించి రోడ్లను తవ్వేసి బరితెగించారని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పాటూరు వెంకటరత్నం విమర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ద్వారకా నగర్ లో గీతాంజలి స్కూల్ పక్కన రెండు వీధుల రోడ్లను తవ్వేసి జనం రాకపోకలకు అంతరాయం కలిగించి రోడ్డు స్థలాన్ని ఆక్రమించిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. స్థలాల ఆక్రమణ గురవడం విన్నాం కానీ ఈ విధంగా ఏకంగా వీధి రహదారులను సైతం ప్రవేశ ఆక్రమించడం అన్యాయమని స్థానికులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుల వద్ద వాపోయారు.

ద్వారకా నగర్ లో గీతాంజలి స్కూల్ పక్కన ఉన్న స్థలం విషయంలో వివాదం నడుస్తుండగా ఆ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాల్సింది పోయి ఏకంగా రెండు రహదారులను తవ్వేసి తిరుపతి నగరంలో రోడ్లు కూడా మావే అన్నట్లు అధికార పార్టీ నాయకులు వ్యవహరించడం దుర్మార్గమని విమర్శించారు. టిడిపి సీనియర్ నాయకులు సూరా సుధాకర్ రెడ్డి, వారి అనుచరులు ఈ ఆక్రమణకు పాల్పడినట్లు స్థానికులు నుంచి సమాచారం వచ్చిందని, బహిరంగంగా ప్రజలు అందరూ చూస్తుండగా రోడ్డును కూడా తవ్వేయడం ఏమిటని వెంకటరత్నం ప్రశ్నించారు. తిరుపతి స్మార్ట్ సిటీలో ఈ విధంగా వీధి

రహదారులను ఆక్రమిస్తున్నప్పటికీ అధికారులు ఏం చేస్తున్నట్లు అని ఆయన ప్రశ్నించారు. వీధి రహదారులు స్థలాలను ఆక్రమించి రోడ్లను తవ్వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుపతి నగరపాలక సంస్థ అధికారులు స్పందించి ఆక్రమణ కు గురైన ద్వారకా నగర్ లోని వీధి రహదారులు రెండింటిని తక్షణం పునరుద్ధరించాలని, ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు.

అన్నమయ్య సంకీర్తనలను పరిష్కరించడంలో రాళ్ళపల్లి వారి కృషి మరువలేనిది

ఆచార్య రాళ్లపల్లి దీప్త

అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ 133వ జయంతి తిరుపతి(టీటీడి),జనవరి23,మనం న్యూస్: శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలను పరిష్కరించడంలో రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ విశేష కృషి చేశారని ఆయన మనవరాలు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ విభాగాధిపతి ఆచార్య రాళ్లపల్లి దీప్త తెలిపారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో గురువారం ఉదయం శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 133వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య రాళ్లపల్లి దీప్త అధ్యక్షోపన్యాసం చేస్తూ రాళ్లపల్లి వారికి సంగీతం, సాహిత్యం రెండు కళ్లు లాంటివని, శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి సంకీర్తనలను రాగి రేకుల నుండి పరిష్కరించి గ్రంథస్తం చేయడంతోపాటు వందల కృతులను స్వరపరిచారన్నారు. రాగి రేకుల్లో పేర్కొన్న రాగాలతోనే

స్వరపరిచారని, ఈ రాగాలు ప్రస్తుతం లేకపోయినా అన్నమయ్య కాలం నాటి సమకాలీన సంగీతాన్ని దృష్టిలో ఉంచుకుని బాణీలు కూర్చారని తెలియజేశారు. ఈయనకు సంస్కృతం, ప్రాకృతం, తెలుగు, కన్నడ భాషల్లో మంచి పాండిత్యం ఉందని, ఈ కారణంగానే అన్నమయ్య రాగిరేకుల్లోని సాహిత్యాన్ని చక్కగా అర్థం చేసుకుని పరిష్కరించారని వివరించారు. గౌరిపెద్ది వేంకట శంకర భగవాన్ మాట్లాడుతూ, అద్భుతమైన సాహితీ సృజన చేసిన ప్రముఖులలో రాళ్ళపల్లి ఒకరని అన్నారు. తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలు పరిష్కరించడంలో రాళ్ళపల్లి వారు విశేష కృషి చేశారన్నారు. సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా అన్నమయ్య కీర్తలలోని ఆనాటి సాహిత్యాన్ని పరిష్కరించి అందించినట్లు వివరించారు.

అనంతరం ప్రముఖ శాసన పరిశోధకులు తొండవాడకు చెందిన సొరకాయల కృష్ణారెడ్డి మాట్లాడుతూ, అన్నమయ్య సంగీత సాహిత్యం తెలిసిన వాగ్గేయకారుడన్నారు. ఆయన సంకీర్తనలలో అలంకారాలు, భావాలు, రసాలు కలిసి ఉంటాయన్నారు. భారత, భాగవత, పురాణ ఇతిహాసాలను అపూర్వ సాహిత్యంతో అందించిన సంకీర్తనలను రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ మనకు అందించారని వివరించారు.

ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు రాజగోపాలరావు, రాళ్ళపల్లి దీప్త, ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీమతి కోకిల, ఇతర అధికారులు, పురప్రజలు పాల్గొన్నారు.

మండలం అంతటా ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

శాంతిపురం మండలం జనవరి 23 మనం న్యూస్: శాంతిపురం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి లోకేష్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ కేక్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుకు తగ్గ తనయుడిగా, తనదైన శైలితో రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్న మంత్రి వర్యులు నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు. రాళ్ళబూదుగురు, సాతు గ్రామం లో నారా లోకేష్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు, బాణాసంచా వేడుకలతో కేకు ను కట్ చేసి నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలు చేస్తూ వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు, నాగరాజు, ఉదయ్ కుమార్, విజయరామిరెడ్డి,నాగరాజు, నారాయణరెడ్డి, జయరామిరెడ్డి, ఆర్ఎస్ మని, బసవరాజు, జయరాజు రమేష్,చంద్ర, గోవిందరాజులు,రాజేంద్ర, బాలసుబ్రమణ్యం,కుమార్, రఘుపతి,మురళి, రామప్ప,వాజిద్, సురేష్,సుల్తాన్, శ్రీనివాసులు రెడ్డి,శ్యామలమ్మ,సుగుణమ్మ,అనసూయ,చంద్రకళ మరియు పలువురు నేతలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు చెవిరెడ్డి పరామర్శ..!

చంద్రగిరి, జనవరి 23 మనం న్యూస్ : నియోజకవర్గంలోని ఇద్దరు జర్నలిస్టుల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి పరామర్శించి ఓదార్చారు. చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు మండలాల్లో గురువారం పర్యటిస్తున్న ఆయన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు కూడా ధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ముందుగా చిన్నగొట్టిగల్లు మండలం శాంతినగర్ కు చెందిన మనం దిన పత్రిక విలేఖరి హరి తండ్రి వెంకటస్వామి మరణించడంతో ఆ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అలాగే చంద్రగిరి మండలం రెడ్డివారి పల్లికి చెందిన శంకర్ (బిగ్ టీవీ రిపోర్టర్) తండ్రి చెంగల్రాయులు మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి ఓదార్చారు. అనంతరం జర్నలిస్టులకు అండగా ఉంటానని, ఏ అవసరం వచ్చినా తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కష్టంలో ఉన్నప్పుడు చెవిరెడ్డి ఇంటికి వచ్చి ఓదార్పు కల్పించడం పట్ల జర్నలిస్టుల కుటుంబ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు.



శ్రీవారి ఆలయంలో ముగిసిన అధ్యయనోత్సవాలు

తిరుమల,జనవరి23,మనం న్యూస్: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గత ఏడాది డిసెంబరు 30వ తేదీ నుండి జరిగిన అధ్యయనోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలోని రంగనాయకుల మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని వేంచేపు చేసి దివ్యప్రబంధ గోష్టి నిర్వహించారు.

గత 25 రోజులుగా శ్రీవారి ఆలయంలో శ్రీవైష్ణవ జీయంగార్లు 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను గోష్ఠిగానం ద్వారా ప్రతి రోజు స్వామివారికి నివేదించారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను పారాయణం చేశారు.

గురువారంనాడు అధ్యయనోత్సవాల్లో చివరిరోజు కావడంతో "తన్నీరముదు" ఉత్సవం నిర్వహించారు. అధ్యయనోత్సవాలు ముగిసిన అనంతరం మరుసటిరోజు అనగా జనవరి 24న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు దక్షిణ మాడ వీధిలోని శ్రీ తిరుమలనంబి ఆలయానికి వేంచేస్తారు.

చేపల పెంపకం పై అవగాహన సదస్సు.

చౌడేపల్లి జనవరి 23 మనం న్యూస్: సమీకృత వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా చేపల పెంపకం పై మహిళా రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు గురువారం వెలుగు ఆధ్వర్యంలో మండలంలోని కాకతీయ పంచాయతీ మర్రిమాకులపల్లిలో వెలుగు మహిళా రైతులకు ఆక్వా రంగంపై ఆ సంస్థ ప్రతినిధి ఉదయ్ కుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో లీలా మాధవి ప్రసంగిస్తూ మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి పథంలో పయనించాలన్నారు అనంతరం చేపల పెంపకం సబ్సిడీలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సుబ్రహ్మణ్యం సీసీలు శ్రీనివాసులు సుగుణ రమేష్ నాగరత్న సంఘమిత్రలు మహిళా రైతులు పాల్గొన్నారు

ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి (ప్రతినిధి) జనవరి 23 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మరియు ఆర్టీసీ కుడలి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద విద్యమరియు ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను శ్రీకాళహస్తి ఎంఎల్ఏ బొజ్జలసుధీర్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువత ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కేక్ కట్ చేసి దేశం నాయకులు తినిపిస్తూ మంత్రి నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.

గత ప్రతిపక్షంలో తెలుగుదేశం పార్టీకి అండగా పాదయాత్ర చేస్తూ, అనేక కష్టాలను వైసీపీ ప్రభుత్వంలో నారా లోకేష్ ఎదుర్కొన్నారని, పట్టుదలతో ప్రజాభిమానాన్ని సాధించుకుంటూ నారా లోకేష్ ఓ ప్రజా ప్రతినిధిగా ఎదిగారన్నారు, పాదయాత్రలో ఆయన తనకు అనేక సూచనలను సలహాలను అందజేశారని ,మంత్రి నారా లోకేష్ ఆదేశాల తనకు ఎమ్మెల్యే టికెట్టు అధిష్టానం కేటాయించిందని ,ఈ సందర్భంగా తెలియజేశారు. నేడు ఆయన తండ్రికి తగ్గ తనయుడిగా పార్టీకి ప్రజలకు అనేక సేవలను అందజేస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అనేక విధాలుగా అభివృద్ధి చెందుతూ విద్యారంగంలో విద్యార్థులు నేడు ఎదుగుతున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు

కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పులివర్తి నాని లి

చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని.

చంద్రగిరి, జనవరి 23 మనం న్యూస్ : చంద్రగిరి పట్టణం టవర్ క్లాక్ వద్ద రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చంద్రగిరి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి టవర్ క్లాక్ కూడలి వద్ద బాణా సంచాల మోతతో స్వాగతం పలికారు.మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొని, భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు పంచిపెట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని. అనంతరం చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా, రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి, రమేష్ రెడ్డి, సురేష్ రెడ్డి, లంకెల్ల లలిత, సింగ్ సుధా, భారీగా కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

రామసముద్రం, జనవరి 23 మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి మినిస్టర్ నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా మండలంలో నిర్వహించారు.మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నరలోకేష్ ను కొనియాడారు. నారా లోకేష్ జన్మదినము పురస్కరించుకుని గురువారం స్థానిక చెక్పోస్ట్ కూడలిలో లోకేష్ చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారికి తోడుగా నేనున్నానంటూ అధికారం రాగానే ఇచ్చినహామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళల ముందుకు తీసుకుని వెళుతోందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొండూరు నారాయణరెడ్డి, కృష్ణంరాజు యాదవ్, ముని వెంకటస్వామి, శివశంకర్ మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,రాజేష్ రూపేష్ రెడ్డి, బాలాజీ,కృష్ణప్ప,చాంద్ బాషా, రమేష్ రెడ్డి, వికాస్ స్వామి, టేకుపల్లి రాంమూర్తి, టేకుపల్లి రమణ మండల నాయకులు పాల్గొన్నారు.

తిరుమలలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

తిరుమల,జనవరి23,మనం న్యూస్: తిరుమల శ్రీవారి సన్నిధి అఖిలాండం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం మరియు తెలుగుదేశం పార్టీ తిరుమల అధ్యక్షుడు రాజు యాదవ్. గురువారం ఉదయం తిరుమల అఖిల్ అన్న వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు 511 కొబ్బరికాయలు,3 కేజీల కర్పూరం స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కోడూరు బాలసుబ్రమణ్యం మా యువ నాయకుడు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దేవదేవుని వేడుకున్నట్టు తెలిపారు. తిరుమల అధ్యక్షుడు రాజు యాదవ్ మాట్లాడుతూ మా యువ నాయకుడు మరింత ఉన్నత పదవులు అధిరోహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుమల ప్రధాన కార్యదర్శి శివ షణ్ముగం , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకులు, తెలుగు యువత నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో వాడవాడల సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు

మదనపల్లి, జనవరి 23, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్, సాయిబాబా గుడి వద్ద, మున్సిపల్ కార్యాలయం వద్ద, బెంగళూరు బస్టాండ్ కూడలి లో, ఎన్టీఆర్ సర్కిల్, చౌడేశ్వరి కళ్యాణ మండపం సర్కిల్, సొసైటీ కాలనీ, తట్టివారిపల్లి లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ భాషా పాల్గొని కేకు కోసి, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని లోకేష్ బాబు యువగలం పాదయాత్రను చేపట్టి రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పును తీసుకోచ్చారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా, తాతకు తగ్గ మనవడిగా పార్టీ కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమైందన్నారు. లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తామన్నారు. జన్మదినం రోజు జన్మదిన వేడుకలు చేసుకోకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం దావోస్ పర్యటనలో ఉండటం వారికి ఈ రాష్ట్ర ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు... నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంచర్ల చింటూ చేపట్టిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలతో కలిసి కేకును కోసి సందడి చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,షషీర్ , నాగూర్ వలి, రఘుపతి నాయుడు, జేసీబీ మధు, బిసి నాయకులు బెల్లె రెడ్డి ప్రసాద్, రామకృష్ణ ఆచారి, కత్తి లక్ష్మన్న, పూలకుంట్ల హరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

వి కోట జనవరి 23 మనం న్యూస్: యువనాయకుడు మంత్రి నారా లోకేష్ 42 వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని యన్.టి.ఆర్ సర్కిల్ లో మండల పార్టీ అధ్యక్షుడు ఏ యం రంగనాథ్ ఆధ్వర్యంలో టి డి పి కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు భారీ కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పాలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, ప్రజాసేవకు యువ నాయకుడు లోకేశ్ బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. లోకేశ్ సారథ్యంలో రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రాంబాబు నాయుడు,యం.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ, కాంట్రాక్టర్ నాగరాజు,మాజీ జెడ్పిటిసి చౌడప్ప,వి.కోట మేజర్ గ్రామపంచాయతీ ఇంచార్జ్ నారాయణస్వామి, ఐటీడీపీ సభ్యులు గౌస్ పీర్, యువ నాయకులు ధీరజ్,శబరీష్, ఎల్.ఐ.సి రాము,పాల్గొన్నారు.

తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఘనంగా పుట్టినరోజు వేడుకలు

తిరుచానూరు, జనవరి 23 (మనం న్యూస్) చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని ఆదేశాల మేరకు, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి నేతృత్వంలో తిరుచానూరు నవజీవన్ అందుల పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తిరుపతి రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి తరఫున విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయగా.., తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో హరిరామ్ రెడ్డి కేక్ కట్ చేసి అందుల విద్యార్థిని విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మధు శేఖర్, హరి రామ్ రెడ్డి, దామ సాయి రాయల్, సూర్య, తిరుపతి రూరల్ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు సల్మాన్ రాజు, కరీముల్లా, వాసు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సత్యవేడులో ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుక

సత్యవేడు,జనవరి 23,మనం న్యూస్.సత్యవేడులో రాష్ట్ర మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకగురువారం ఘనంగా నిర్వహించారు.నారాలోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలు,పార్టీ శ్రేణులు లోకేష్ జన్మదిన సంబరాలను జరుపుకున్నారు.ముఖ్య అతిథులుగా టిడిపి నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్,సమన్వయకర్త డాక్టర్ శ్రీపతి బాబు,క్లస్టర్ ఇంచార్జ్,మాజీ మండల అధ్యక్షుడు పరమశివం,జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సుందర రామిరెడ్డి,లోకయ్య రెడ్డి తదితరులు హాజరయ్యారు. సత్యవేడు పట్టణం గాంధీ విగ్రహం వద్ద పార్టీ శ్రేణుల మధ్య భారీ కేకును టిడిపి పరిశీలకులు చంద్రశేఖర్ కట్ చేశారు.అనంతరం మంత్రి నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకొని వీకేఎన్ కళ్యాణ మండపంలో టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.ఆయన కోఆర్డినేటర్ శ్రీపతి బాబు,పార్టీ నేతలతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలసుందరం రెడ్డి,మురళి(చికెన్ చిన్న), శశిమోహన్ నాయుడు,రాధాకృష్ణ,జడేరి బాబు, షణ్ముగం,ప్రభాకర్ రెడ్డి,సురేంద్ర రెడ్డి,సురేష్ హేమభూషణం,ధనశేఖర్,అరుల్నాదన్,మోహన్,దనే ష్ కుమార్,సుబ్రహ్మణ్యంరాజు,పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుక

బుచ్చినాయుడు కండ్రిగ,జనవరి 23, మనం న్యూస్.మండల టీడీపీ అధ్యక్షులు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. మంత్రి నారా లోకేష్ కు నాయకులు, కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయుడు, మధుసూదన్ నాయుడు, రవినాయుడు, మునిచంద్రా నాయుడు, శశి, శ్రీనివాసులు, కార్తీక్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రూట్ మార్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుక

శ్రీకాళహస్తి, జనవరి 23, మనం న్యూస్:శ్రీకాళహస్తిలోని పెద్ద మసీదు వీధి లో ఫ్రూట్ మర్చంట్. అసోసియేషన్ ముస్లిం యువత ఆధ్వర్యంలో గురువారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుక వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాపట్టణటీడీపీ అధ్యక్షుడు విజయ్ కుమార్, రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వహకా కార్యదర్శి షాకిర్ అలి, పాల్గొని కేక్ కట్ చేసి. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. యువతకు కేక్ తినిపించారు , మంత్రి నారా లోకేష్ కు యువతతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ కార్యక్రమంనిర్వహించారు.కార్యక్రమంలోమైనార్టీ పట్టణ అధ్యక్షులు షఫీ,నూరు మిర్జావలి, వెంకటేశు చౌదరి. మీర్జా ఆజాద్, చానా అహ్మద్ బాషా, జిమ్ లేషా, తహలీల్, మీ మీర్జా శ్రీనివాసులు, ముజిబ్, తదితరులు పాల్గొన్నారు.

తొండమాన్ పురంలో మంత్రి లోకేష్ పేరుపైన అర్చన

శ్రీకాళహస్తి(ప్రతినిధి)జనవరి 23 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సాంకేతిక శాఖ మాత్యులు మరియు ముఖ్యమంత్రి తనయుడు శ్రీ నారా లోకేష్ బాబు జన్మదినము సందర్భంగా, శ్రీకాళహస్తి నియోజకవర్గం లో శ్రీకాళహస్తి రూరల్ మండలం తొండమాన్ పురం లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లో నారా లోకేష్, బ్రాహ్మణి, దేవాన్స్ ల పేరిట అర్చన చేయించడం జరిగింది.నారా లోకేష్ బాబు కి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ కి దిశ,దశా నిర్దేశి కుడై యువ ముఖ్యమంత్రి గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలన చేయాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు %+%. కామేష్ యాదవ్ గారు,మాజీ వైస్ ఎంపీపీ మరియు నియోజకవర్గం %దీఎ% సెల్ అధ్యక్షులు %వీ%. దొరయ్ రాజ్ రెడ్డి,శ్రీకాళహస్తి మండల%దీజ% సెల్ అధ్యక్షులు సోయింది. ఈశ్వర్ రెడ్డి, విజయ్ కుమార్, మునస్వామి, శివకుమార్, నున్నా. సుధాకర్, విజయ్,పల్లమాల.మహేష్ రెడ్డి, రెడ్డివారి. శంకర్ రెడ్డి ముచ్చివోలు. నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి కి వెండి బిందులు విరాళం

కాణిపాకం జనరల్ 23 మనం న్యూస్. శ్రీ స్వామివారి ఆలయమునికి వెండి 5 బిందెలు పాలాభిషేకంనకు విరాళం సుమారు 5 కిలోలు, సుమారు విలువ – 5,00,000/– రూపాయలు,లి దాత – శ్రీ %ఎ%. సాయిరాజ్ గారు, వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్ వాస్తవ్యులు, దేవస్థానం ఈ వో శ్రీ పెంచల కిషోర్ గారికి అందజేశారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

అరిగిలవారిపల్లెలో మునిరత్నంకు ఘణనివాలి

చెవిరెడ్డి, తిరుపతిమేయర్ శిరీషమునిరత్నం

కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఇద్దరు నేతలు

చంద్రగిరి జనవరి 23మనం న్యూస్ :అరిగిలవారిపల్లె లో ఇటీవల మృతి చెందిన జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణియాదవ్ తండ్రి,జర్నలిస్ట్ పానేటి చెంగల్రాయులు మేనమామ అయిన దళవాయి మునిరత్నం మృతి చెందారు.గురువారం కర్మ క్రియలు సందర్భంగా చంద్రగిరి మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీషలు అరిగిలవారిపల్లె చేరుకొని ఘన నివాళి అర్పించారు. తిరుపతి జిల్లా,చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతి అరిగిలవారిపల్లెకు చెందిన దళవాయి మునిరత్నం భోగి పండుగ రోజు గుండెపోటుతో మృతి చెందారు. అనంతరం కర్మ క్రియలను గురువారం నిర్వహిస్తున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,అదేవిధంగా బంధువైన తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష గ్రామాన్ని చేరుకొని కర్మ క్రియలు కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు,హాజరైన మునిరత్నంకు ఘణనివాలి అర్పించారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష ప్రజలందరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ యంపిపి వెంకటరత్నం, యంటిసిలు మాదవరెడ్డి,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, సిపిఐ నాయకులు జనార్దన్, నాయకులు మల్లంచంద్రమౌళిరెడ్డి, జనార్దన్ యాదవ్, మస్తాన్,అగరాల దేవారెడ్డి,భాస్కర్ రెడ్డి,శంకర్ యాదవ్,సిహెచ్ రెడ్డెప్ప,కసాగోపాల్,అమాస నాగేశ్వరరావు,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి సన్నిధిలో పూతలపట్టు శాసనసభ్యులు



కాణిపాకం జనవరి 23 మనం న్యూస్.శ్రీ స్వామివారి దర్శించుకున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారు స్వామివారిని దర్శించుకున్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా ఆయన పేరు పై ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకం మరియు అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీ పెంచల కిషోర్ గారు, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, స్థానిక నాయకులు, జిల్లా నాయకులు, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి సన్నిధిలో ఏలూరు రేంజ ఐజిఅశోక్ కుమార్

కాణిపాకం జనవరి 23 మనం న్యూస్. శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏలూరు రేంజ్ ఐ.జి శ్రీ అశోక్ కుమార్ గారు, ఐ.పి.ఎస్ స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఈ కార్యక్రమంలో కాణిపాకం ఎస్.ఐ ధరణిధర తదితర్లు ఉన్నారు.

మంత్రి లోకేష్ ఆరోగ్యంగా ఉండాలి

కొబ్బరికాయలు కొట్టిన రాష్ట్ర మహిళ నాయకురాలు: పుష్పావతి

తిరుపతి జనవరి 23 మనం న్యూస్ : ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆరోగ్యంగా ఉండాలని అభిమానులు మధ్య

రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యురాలు వెంకట పుష్పావతి యాదవ్ శ్రీవారిని మొక్కుకుని కొబ్బరికాయలు కొట్టారు . గురువారం స్థానిక అలిపిరి పాదాల మండపం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి పుట్టినరోజు సందర్భంగా తిరుపతి టిడిపి నాయకులు కొబ్బరికాయలు కొట్టి లోకేష్ బాబు ఆరోగ్యం గా ఉండాలని మొక్కలు మొక్కుకున్నారు . ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కార్యవర్గ కార్యదర్శి వెంకట పుష్పవతి మాట్లాడుతూ యువ నాయకుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆరోగ్యంగా ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కోరుకుంటూ తిరుపతి నగరం టిడిపి నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అందరికీ ఆ దేవదేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నామని తెలిపారు .

లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాళహస్తి (ప్రతినిధి) జనవరి 23 మనం న్యూస్: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, తెలుగు గంగ కాలనీ, శ్రీకాళహస్తి లో కంప్యూటర్ సైన్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి రాజశేఖర్ గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్సీ డిగ్రీ విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ బోధించడానికి ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్)/ ఎమ్మెస్సీ (ఐ టి)/ఎం సీ ఏ/ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్ లేదా ఐటీ)లో 55 శాతం మార్కులు సాధించిన వారు అర్హులన్నారు.అలాగే పీహెచ్డీ, యూజీసీ%–%నెట్, సెట్ ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు.

జిల్లాలో యుతకు ఉపాధి కల్పించే దిశగా నైపుణ్యాభివృద్ధి, సంకల్ప ఫండ్స్

ప్రణాళికను రూపొందించండి : జిల్లా కలెక్టర్, డా.ఎస్. వెంకటేశ్వర్

తిరుపతిటౌన్, జనవరి 23,మనం న్యూస్ : జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంకల్ప ఫండ్స్, ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా వృత్తి నైపుణ్య అభివృద్ధి కమిటీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు జిల్లా నైపుణ్య అభివృద్ధి, సంకల్ప ఫండ్స్ మరియు ఇతర ప్రాజెక్టులు కార్యాచరణ ప్రణాళికల గురించి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నిరుద్యోగ యువత వారు కోరుకుంటున్న రంగంలో దానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంకల్ప ఫండ్స్ మరియు వినియోగించి ప్లానింగ్ ద్వారా కోర్సులకు శిక్షణ తరగతులు మరియు స్వయం ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యువతకు ఎస్పీ యూనివర్సిటీలో నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతినెల డ్రోన్ ట్రైనింగ్ మీద శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. %నాజు×% సంస్థ, ద్వారా నారావారిపల్లి లోని యువత కోసం లైట్ మోటర్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలియజేశారు.

సూళ్లూరుపేట నియోజకవర్గం లోని నాయుడుపేట నందు త్వరలో పి ఎం కె వి వై– స్కిల్ హబ్, ఇతర శిక్షణ కేంద్రం లాగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ గారు అధికారులకు తెలియజేశారు.

పీఎం విశ్వకర్మ లో శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు త్వరలో వారికి డి బి టి సాయం మరియు టూల్ కిట్స్ అందజేయాలని అంతేకాకుండా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలియజేశారు మరియు జిల్లాలోని 21 సంవత్సరాలు పైన ఉన్న మరియు 24 సంవత్సరాల లోపల ఉన్న యువతీ యువకులు, పీఎం ఇంటర్న్ షిప్ పథకం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటర్న్ షిప్ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. పీఎం ఇంటర్నషిప్, పీఎం విశ్వకర్మ, పీఎంకెవిపై

ఁథకాల ప్రోగ్రెస్ సమీక్షిస్తూ ఆంధ్ర ప్రదేశ్ లో తిరుపతి జిల్లా మొదటి స్థానం లో ఉన్నందుకు జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారిని అభినందించారు.. తిరుపతి జిల్లాలోని యువతి యువకులను ఉద్దేశించి రాబోయే రోజుల్లో ప్రతి ఒక నియోజకవర్గంలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు మెరుగ్గా కల్పించాలని తెలియజేశారు. అలాగే జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులను గుర్తించాలని జిఎం,పరిశ్రమలు, డిఇఓ, ఎంప్లాయిమెంట్, పిడి,డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని భారీ మరియు మధ్యతరగతి పరిశ్రమంలోని అవకాశాలను ఇదివరకే గుర్తించడం జరిగింది ఈ గుర్తించిన అవకాశాలను యువతకి జాబ్ మేళాల ద్వారా ఇండస్ట్రీ కస్టమైసేడ్ స్కిల్ ట్రైనింగ్ ద్వారా ఉపాధి కల్పించవలసిందిగా ఆదేశించారు.

జిల్లాలో పదవ తరగతి , ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, ఇంజనీరింగ్ కోర్సులు చేసిన వారిని గుర్తించి వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎలక్ట్రీషియన్ , వైర్ మెన్, మోటార్ మెకానిక్ విభాగాలతో ప్లంబర్ , కార్పెంటర్ తదితర అంశాల్లో కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో డిస్ట్రిక్ స్కిల్ డెవలప్మెంట్ కమిటీ కన్వీనర్ డిఆర్డిఏ ,ప్రాజెక్ట్ డైరెక్టర్, %ఎ.చీ%.శోభన్ బాబు గారు, జిఎం, ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ శ్రీరామ్ మూర్తి, , జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఆర్. లోకనాథం శ్రీ పద్మావతి యూనివర్సిటీ మరియు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రతినిధులు, ఎల్డిఎం విశ్వనాథ రెడ్డి, ఎడి న్యాక్ సతీష్ చంద్ర, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, వెంకటరమణ, శ్రీమతి .సరిత, జి డి ఎం, సీడప్, ఐటిఐ, పాలిటెక్నిక్ కన్వీనర్స్, ఎస్ సి , ఎస్టి,బీసీ, డిడి,సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, మైనారిటీ కార్పొరేషన్ ఈడీలు, ఏపీ ఎస్ఎస్డిసి, నాక్, సీడ్ యాప్, ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి శిథిలాల దర్శనం... బాగున్న డివైడర్లు కూల్చివేత...

మీటరు రోడ్డు వెడల్పు... అవగాహన లేని అధికారులు

శ్రీకాళహస్తి (ప్రతినిధి)జనవరి 23 మనం న్యూస్: మరో నెల రోజుల్లో శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఇందుకోసం దేవస్థానం అధికారులు ఒకవైపు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి. వీటికి తోడు మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి అధికారులు కూడా నిర్మాణ పనులు ప్రారంభించారు. బాగున్న డివైడర్లను కూల్చివేసి కొత్తగా నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్డును మరో మీటరు వెడల్పు చేయనున్నారు. అయితే మహాశివరాత్రి లోపు ఈ పనులు పూర్తయ్యే అవకాశాలు చాలా తక్కువ.... అధికారుల అవగాహన లోపం కారణంగా శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం దేవస్థానం అధికారులు భిక్షాల గాలిగోపురం నుంచి టూరిస్ట్ బస్టాండ్ వరకు 40 అడుగుల రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి భూసేకరణ సమస్య ఉంది. ఇది చాలదన్నట్లు మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి అధికారులు కూడా పనులను ప్రారంభించారు. పట్టణంలోని ఏపీ సీడ్స్ సర్కిల్ నుంచి రామసేతు వంతెన వరకు ఉన్న రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ను ఒకవైపు కూల్చివేశారు. డివైడర్ల మధ్యలో ఉన్న వివిధ రకాల మొక్కలను తొలగించేశారు. డివైడర్ను వెడల్పు చేయనున్నారు. అంతేగాకుండా సిమెంట్ రోడ్డును ఒక మీటరు వెడల్పు చేయడానికి ఆర్ అండ్ బి అధికారులు పనులు త్వరలో ప్రారంభించనున్నారు. ఆరేడు సంవత్సరాల క్రితం డివైడర్ల నిర్మాణం జరిగింది. డివైడర్లు ఎక్కడా దెబ్బ తినలేదు. అయితే డివైడర్ వెడల్పు తక్కువగా ఉందనే సాకుతో ఒకవైపు కూల్చివేసే పనులు జరుగుతున్నాయి. డివైడర్ వెడల్పును పెంచనున్నారు. అంతేగాకుండా సిమెంట్ రోడ్డును ఒక మీటరు వెడల్పు చేయడానికి ఆర్ అండ్ బి అధికారులు పనులు త్వరలో ప్రారంభించనున్నారు. ఆరేడు సంవత్సరాల క్రితం డివైడర్ల నిర్మాణం జరిగింది. డివైడర్లు ఎక్కడా దెబ్బ తినలేదు. అయితే డివైడర్ వెడల్పు తక్కువగా ఉందనే సాకుతో ఒకవైపు కూల్చివేసే పనులు జరుగుతున్నాయి. డివైడర్ వెడల్పును పెంచనున్నారు. ఈ పనులు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరుగుతుండగా, రహదారులు భవనాల శాఖ అధికారులు సిమెంట్ రోడ్డును మరో మీటరు వెడల్పు చేయనున్నారు. 20 రోజుల్లో నిర్మాణం పూర్తవుతుందని మున్సిపాలిటీ డీఈ చెబుతున్నారు. దీనివల్ల వాహనాల రాకపోకలకు కూడా అంతరాయం కలుగుతున్నది. 53 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయిన తర్వాత రోడ్లు భవనాలు శాఖ ఆధ్వర్యంలో రోడ్డును మరో మీటరు వెడల్పు చేయనున్నారు. నెల రోజుల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండగా, ఉత్సవాలకు ముందు పనులను ప్రారంభించడం అధికారుల అలసత్వం అవగాహన లోపమే అని చెప్పక తప్పదు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే డివైడర్ల నిర్మాణం జరిగింది. పూల మొక్కలు పెట్టి రెండు వైపులా రంగులు కూడా వేశారు. బాగున్న డివైడర్లను కూల్చివేసి తిరిగి నిర్మాణం చేయాలనే ఆలోచనపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఎన్నో సమస్యలు ఉండగా లక్షణంగా ఉన్న దాన్ని కూలగొట్టి, నిర్మాణం చేయాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. అందులోనూ మహాశివరాత్రి సమయంలో ఈ పనులు చేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాశివరాత్రికి శివయ్యను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు శిథిలాలను చూసి బాధపడే అవకాశం అధికారులు కల్పిస్తున్నారు. 7 నెలల క్రితం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. అప్పటినుంచి పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేశారు...

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సి.టీ. రవి కి స్వాగతం పలికిన కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, జనవరి 23,మనం న్యూస్. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో బీజేపీ నేత మాజీ మంత్రి,ప్రస్తుత జాతీయ ప్రధాన కార్యదర్శి సిటీ రవి కి బీజేపీ నాయకులు స్వాగతం పలికారు.

గురువారం తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం గజమాలతో సత్కరించి, శ్రీకాళహస్తి స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో సన్మానించి, తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా అధ్యక్షులు శామంచి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ఎస్వీ రమణ, మండల అధ్యక్షులు ఆర్ . హరీష్ రెడ్డి, వేడం కృష్ణయ్య, తిరుమల శెట్టి నరేష్, ప్రేమ్ కుమార్ రెడ్డి, సజ్జలు హరీష్, కనపర్తి రవి తేజ, నాని, గిరిధర్ సాయి, సూర బిందు కుమార్, సిద్దూ శ్రీనివాస్, చైతన్య, కుమార్, ఆముదాల మునిరాజ, గురుజాల హరీష్, సుబ్బు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో అటహాసంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు.

కేక్ కట్ చేసి..... రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని.

రామచంద్రపురం/ చంద్రగిరి: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం వ్యవస్థాపకులు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు చంద్రగిరిలో అటహాసంగా జరిగాయి. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద బాణాసంచాల పేల్చి, ఎమ్మెల్యే పులివర్తి నాని భారీ కేక్ కట్ చేసి.... ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజన్ ఉన్న యువ నేత సారధ్యంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. యువగళ్ళంలో 3250 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను గుర్తించి, ప్రజలను చైతన్యవంతులు చేశారని పేర్కొన్నారు. నాడు యువగళ్ళంలో ప్రజలకు ఇచ్చిన హామీలను టిడిపి అధికారంలోకి వచ్చి మంత్రిగా హామీలను నెరవేరుస్తున్న గొప్ప యువ నాయకుడు అని అభివందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్ గౌస్ బాషా,, కుమార్ రాజా రెడ్డి, దుబాసి రామ్మూర్తి, జయచంద్రారెడ్డి, వి.రమేష్ రెడ్డి, ఏజిపల్లి బాల, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, సక్కూరిధనంజయ రెడ్డి, ఆర్ మునిరత్నం రాయల్, లంకెళ్ళ లలిత, అమ్ములు, సింగు సుధా, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ఆర్ సి పురంలో ప్రజా నాయకుడు పుట్టినరోజు వేడుకలు.

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, ప్రజా నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, చేకూరి జనార్దన్ చౌదరి, కే నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి, అక్షయ క్షేత్రంలో ప్రత్యేక ప్రతిభావంతులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేకూరి వెంకట ప్రసాద్, రాయల చెరువు నీటి సంఘాల అధ్యక్షుడు కే అర్జున్ నాయుడు, బాదూరు కోటేశ్వర్ రెడ్డి, చెరుకూరి రవికుమార్, నాగభూషణం, కొట్టే రామిరెడ్డి. టి వెంకటేష్ రెడ్డి, ఆకా దేవరాజులు, బాబయ్య, ప్రభాకర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా రాష్ట్రం అభివృద్ధి

ఐటీ మంత్రి లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

శ్రీవారి పాదాల చెంత టిడిపి నాయకులు మొక్కులు

తిరుపతి జనవరి 23 మనం న్యూస్ : రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే మన యువ నాయకుడు ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వం అవసరమని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం అన్నారు. గురువారం స్థానిక అలిపిరి పాదాల మండపం వద్ద టీడీపీ నాయకులు అందరూ నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శ్రీవారి ఆశీస్సులు కలగాలని కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు . అలాగే అలిపిరి గరుత్మంతుని విగ్రహం ముందు కన్వీనర్ ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ అధ్యక్షులు మరియు ఏపీ సాధి కమిటీ అట్లూరు నారాయణస్వామి మరియు శ్రీ శ్రీనివాస నంద సరస్వతి స్వామి అధ్యక్షతన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం ఆధ్వర్యంలో 42 కేజీల కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . శ్రీవారి పాదాల చెంత ఐటీ శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు 42వ జన్మదిన వేడుకలను 42 కేజీల కేకును కట్ చేసి అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టి లోకేష్ బాబు ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్రానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయన ఆరోగ్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని అలాగే యువ నాయకుడుగా పార్టీకి ఆయన సేవలు రాష్ట్రానికి ఆయన అవసరం ఎంతైనా ఉందని పలువురు ఈ సందర్భంగా లోకేష్ బాబును కొనియాడారు .

భార్యపై పెట్రోల్ పోసి నిప్పు అంటించిన భర్త

శ్రీకాళహస్తి ప్రతినిధి జనవరి 23 మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం పెద్ద మసీదు వీధి నివాసం ఉంటున్న ఆరిఫా అనే 50 ఏళ్ల వయసు కలిగిన మహిళపై ఆమె భర్త అయినటువంటి పరివేష్ పెట్రోల్ పోసి అంటించడం జరిగింది. ఈ విషము పైన శ్రీకాళహస్తి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగినది. ప్రస్తుతము ఆమె తిరుపతి రుయా ఆస్పత్రి ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ ఉన్నది ప్రమాదం ఏమీ లేదు వన్ టౌన్ పోలీస్ తెలియజేశారు నిందితుడు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు

విద్యుత్ షాక్ తో ఇల్లు ధ్వంసం.

దాదాపు 20 లక్షలు నష్టం.. బోరుమ నేడుస్తున్న ఇంటి యజమాని.

బంగారుపాలెం జనవరి 23 మనం న్యూస్. బంగారుపాలి మండలంలోని తిమ్మేజి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో దళితవాడకు చెందిన దళితవాడకు చెందిన జ్యోతి కుమార్. గురువారం మధ్యాహ్నం విద్యుత్ శాఖతో ఇల్లు ఖాళీ అయినట్లు కుటుంబ సభ్యులు జ్యోతి కుమార్కు ఫోన్ ద్వారా తెలియజేయగా. హఠాత్తున

వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు రఘునాథ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపాలక్ష్మి...

ఎస్ఆర్ పురం జనవరి 23 (మనం న్యూస్) ఎన్.ఆర్.పురం గ్రామానికి చెందిన శ్రీ రంగరాజపురం మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు, ఎన్.ఆర్. పురం సర్పంచ్ దిలీప్ రెడ్డి తండ్రి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు రఘునాథ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. సమాచారం అందుకున్న గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి, రఘునాథ రెడ్డి మృదేహానికి పూలమాలవేసి నివాళ లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, అన్ని వేళల రఘునాథరెడ్డి కుటుంబానికి అండగా ఉంటారని, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులకు అన్నివేళలా అందుబాటులో ఉండి, వారి సమస్యలు తన సమస్యలుగా భావించి సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా ముందుకు పోతానని స్థానిక నాయకులకు, కార్యకర్తలకు ధైర్యం నింపారు. ఆమెతోపాటు మండల మాజీ జడ్పిటిసి, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి, మండల అధ్యక్షులు మణి, ఎంపీపీ సరిత జనార్ధన్, వైఎస్ఆర్సిపి జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు కాలప్ప,మణి , హరి రెడ్డి, అశోక్,బాబు, ఆనంద్, సుబ్బారెడ్డి, భూపతిరెడ్డి, యోగానందం, ఉమాపతి, ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

విద్యుత్ షాక్ తో ఇల్లు ధ్వంసం.

దాదాపు 20 లక్షల రూపాయలు ఆస్తి నష్టం.

రోబో దమ్మున్న ఇంటి యజమాని.

అప్పో సప్పో చేసి ఇల్లు కట్టుకొని జీవిస్తున్న యజమాని

బంగారుపాలెం జనవరి 23 మనం న్యూస్. బంగారుపాలి మండలంలోని తిమ్మాజి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో దళితవాడకు చెందిన సుందరయ్య. తన కుమారుడు జ్యోతి కుమార్. అప్పోసప్ప చేసుకుని ఇల్లు కట్టుకుని కుటుంబానికి పోషిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ఇంట్లోనే ఎవరు లేని టైంలో విద్యుత్ షాకు సోకి. ఇంట్లోనే బంగారు. 20. సవరాలు. డబ్బులు లక్ష రూపాయలు. కలర్ టీవీ. ఇంట్లోనే సామాన్లు. దాదాపు 20 వేల రూపాయలు ఆస్తి నష్టం వాలెట్లు ఇంటి యజమాని సుందరయ్య. జ్యోతి కుమార్ తెలిపారు. హఠాత్తున గ్రామంలో జ్యోతి కుమార్ కు ఫోన్ ద్వారా తెలియజేయగా హఠాత్తున చిత్తూరు ఫైర్ ఇంజన్ సంఘటన సంఘటన స్థలాన్ని చేరుకుని మంటలు ఆర్పగా అప్పటికే బట్టలు బంగారు. డబ్బులు. కలర్ టీవీ. సోబాలు కాళీ బూడిద అయినట్లు. ఇంటి యజమాని తెలిపారు. హఠాత్తున తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ కు. సచివాలయం సిబ్బందికి వారు హఠాత్తున సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా విద్యుత్తు షాక్ కాలిపోయినట్లు అధికారులు తెలిపారు. జ్యోతి కుమార్ ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అంజలాగా చూడనని తెలిపారు.

రోగులకు గవర్నమెంట్ హాస్పిటల్ లో పాలు పండు బ్రెడ్ పంపిణీ

శ్రీకాళహస్తి(ప్రతినిధి) జనవరి 23 మనం న్యూస్: తొట్టంబేడు మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్, జయచంద్ర నాయుడు ఆధ్వర్యంలో తొట్టంబేడు తాహసిల్దార్ కార్యాలయం వద్ద మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల, నడుమ, కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ కు పుట్టినరోజు వేడుకలు శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా జయచంద్ర నాయుడు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు నేడుతొట్టంబేడు తాహసిల్దార్ కార్యాలయం వద్ద మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నామని తెలియజేశారు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిరాశ నిస్పృహలతో ఉన్నప్పుడు నేనున్నానంటూ, నారా లోకేష్ , తెలుగుదేశం నాయకులకు అండగా ఉండి, తెలుగుదేశం నాయకులను ఒక సైనికుడిగా తయారుచేసి, 2024 ఎన్నికలలో ఘనవిజయంతో తెలుగుదేశం పార్టీ గెలవడానికి నారా లోకేష్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. విద్యా వ్యవస్థకు, విద్యారంగానికి, విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం ద్వారా, నేను విద్యారంగానికి శ్రీరామరక్షగా మారి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందన్నారు.

శ్రీకాళహస్తిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 జయంతి ఉత్సవాలు

శ్రీకాళహస్తి (ప్రతినిధి)జనవరి 23 మనం న్యూస్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 జయంతి ఉత్సవాలు:శ్రీకాళహస్తి.ఏపీ సీడ్స్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్(, టి యు సి సి) ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డిఅధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి,వి, సుందర రామరాజు ప్రసంగిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు లక్ష్యాలు భారతదేశానికి మార్గదర్శిని, వ్యవసాయ పారిశ్రామిక రంగాల అభివృద్ధి దేశ అభివృద్ధికి నాంది పలుకుతుందని, యజమాని కార్మికుల మధ్య మొదటి కార్మిక ఒప్పందం నేతాజీ సారధ్యంలోనే జరిగింది,ఈ దేశం నేతాజీ సోషలిస్టు లక్ష్యాలతోనే పురోగమనం సాధించగలరని అన్నారు.ఆయనజీవితంభావితరాలకు.. ఆదర్శంగామిగు లుతుందని అన్నారు ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి, సుభాష్ చంద్ర రెడ్డి, పి,వి, సుందర రామరాజు, రాష్ట్ర కార్యదర్శి టి రామచంద్రయ్య ల తో పాటు ఈ కార్యక్రమంలో స్థానిక యూనియన్ గౌరవ అధ్యక్షులు మునయ్య , నేతాజీ కళా వేదిక నాయకులు ఎన్ జయరామయ్య, జే, సుధాకర్ లతోపాటు టి యు సి సి యూనియన్ నాయకులు కళావేదిక బాధ్యులు పాల్గొన్నారు

ఇళ్ల స్థలాల కోసం తహసీల్దార్ కు వినతి

బుచ్చినాయుడు కండ్రిగ, జనవరి 23,మనం న్యూస్. కనమనంబేడు గ్రామ పంచాయతీ లో ని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని గురువారం సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ సుబ్రహ్మణ్యం కు వినతి పత్రం అందజేశారు. తమ రెవిన్యూ పరిధిలోని భూమిని ఇతరులు ఆక్రమించారని ఆక్రమణ తొలిగించి పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. సిపిఐ నాయకులు చిన్ని రాజా, ధర్మయ్య లు మాట్లాడుతూ డా, బత్తయ్య నాయుడు పేదలకు చెందాల్సిన భూమిని ఆక్రమించడం సరికాదని న్యాయపోరాటం చేసి పేదలకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమం లో టీడీపీ, వైకాపా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్.కరీముల్లా నియామకం.

శ్రీకాళహస్తి, జనవరి 23,మనం న్యూస్.ముస్లిం మైనారిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్ కరీముల్లా నియామకం అయ్యారు.కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు సూచనలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి సారధ్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీల నియామకంలో భాగంగా ముస్లిం మైనారిటీ విభాగంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్.కరీముల్లా ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు త్వరలో జిల్లా కమిటీల విభాగ నాయకులకు నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని దామోదర్ రెడ్డి తెలిపారు.

డిజిటల్,ఆర్థిక,క్రియాత్మక అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ లక్ష్యం.

జిల్లా నోడల్ అధికారి ప్రసాద్

సత్యవేడు,జనవరి 23,మనం న్యూస్: ఆర్థిక,డిజిటల్,క్రియాత్మక అక్షరాస్యతను సాధించడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమని తిరుపతి జిల్లా ఉల్లాస్ జిల్లా నోడల్ అధికారి ప్రసాద్ అన్నారు.గురువారం స్థానిక మండల మహిళా సమైక్య కార్యాలయంలో వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్ ఆధ్వర్యంలో వాలంటీర్ ఉపాధ్యాయులకు రెండో విడత ఉల్లాస్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉల్లాస్ జిల్లా అధికారి ప్రసాద్ మాట్లాడుతూ కేరళ తరహాలో నూటికి నూరు శాతం ఇక్కడ అక్షరాస్యత సాధించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగానే వయోజన విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఆర్థిక భావనలు,ప్రణాళికల వ్యూహంతో సన్నద్ధం చేయడం, ఆర్థిక నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించేల చూడాలన్నారు.తద్వారా ఆర్థిక వనరులపై నియంత్రణ వస్తుంది అన్నారు.దీంతోపాటు రుణాలు తీసుకోవడం, స్వయం సహాయక సంఘాలకు స్థిరత్వం ఏర్పడుతుందన్నారు.

శ్రీవారి మెట్లు నడక మార్గంలో దర్శనం టోకెన్లు జారీ.

చంద్రగిరి: కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుమలకు శ్రీవారి మెట్లు మార్గాన నడిచి వెళ్లే భక్తులకు గురువారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనం టోకెన్లను జారీ చేసింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా టిటిడి గత 14 రోజులుగా టోకన్లు జారీ నిలిపివేసిన విషయం అందరికీ తెలిసింది. వైకుంఠ ఏకాదశి ఘటం ముగియడంతో నడిచి వెళ్లే .శ్రీవారి భక్తులకు శ్రీవారి మెట్లు వద్ద దర్శనం టోకెన్ల జారీని గురువారం పునః ప్రారంభించారు . శ్రీవారి మెట్లు వద్ద టోకన్లు తీసుకున్న నడిచి వెళ్లే భక్తులు మార్గమధ్యంలో టోకెన్లను టిటిడి విజిలెన్స్ విభాగం సిబ్బంది పరిశీలించి టిటిడి స్టాంప్ వేస్తారు. ఆ స్టాంపు వేసిన టోకన్లు కలిగిన భక్తులను మాత్రమే శ్రీవారి దర్శనానికి క్యూ కాంప్లెక్స్ వద్ద అనుమతిస్తామని టిటిడి అధికారులు తెలిపారు. శ్రీవారి మెట్లు మార్గం ద్వారా నడుచుకునే శ్రీవారి భక్తులకు రోజుకు 5 వేల టోకెన్లు జారీ చేయబడుతుందని అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని శ్రీవారు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని టిటిడి కోరింది.

నాటు సారా ఉట ధ్వంసం

పుంగనూరు జనవరి 23 మనం న్యూస్ : పుంగనూరు ఎక్సైజ్ పరిధిలోని ఓ గ్రామంలో ఎక్సైజ్ అధికారులు నాటు సారా ఉటను ధ్వంసం చేశారు పుంగనూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి కథనం మేరకు... జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పుంగనూరు స్టేషన్ పరిధిలోని జువ్వలదిన్నె తాండ పరిసరాల్లో 800 లీటర్ల నాటుసారా తయారీకి పనికి వచ్చు. బెల్లపు ఉటను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు ఈ దాడిలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ ఢిల్లీ బాబు సుబ్రహ్మణ్యం గౌడ్ నాగరాజు కానిస్టేబుళ్లు సురేంద్ర బాబు వినోద్ శ్వేత మమత రాజేశ్వరిలు పాల్గొన్నారు.

సినీ హీరో నితిన్కు స్వాగతం పలికిన దుర్గా ప్రసాద్.

శ్రీకాళహస్తి, జనవరి 23,మనం న్యూస్. తిరుమల దర్శనార్థం విచ్చేసిన హీరో నితిన్ కి శ్రీకాళహస్తి కి చెందిన నాగమల్లి దుర్గా ప్రసాద్ స్వాగతం పలికారు. గురువారం. తిరుపతి ఎయిర్పోర్ట్ లో స్వాగతం పలికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమం లో బాలాజీ రెడ్డి, వినయ్ కుమార్,స్వామి నాయుడులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

మనం న్యూస్ సదుం జనవరి 23: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం బస్టాండ్ కూడాలిలో రాష్ట్ర మంత్రి, టీడీపీ యువ నాయకులు లోకేష్ నాయుడు జన్మదిన వేడుకలను సదుం మండల టీడీపీ నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదలు చేశారు బాణ సంచా కాల్చి వైబాంగా జన్మదిన వేడుకలను జరుకొన్నారు. ఈకార్యక్రమంటీడీపీ నాయకులు రెడ్డి ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంకటరమణ రెడ్డి, అమరానాథ్, రాజన్న,నారాయణ,మునిరెడ్డి,వసంత్ కుమార్, కృష్ణయ్య, పవన్ కుమార్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మారుతీ రెడ్డి,భువన్ కుమార్ పెద్ద సంఖ్యలో నాయకులు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

కొత్తపల్లి మిట్ట లో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు....

ఎస్ఆర్ పురం జనవరి 23 (మనం న్యూస్)..ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట వాణిజ్య కూడలి లో జాతీయ నాయకుడు మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు గంధమనేని రాజశేఖర్ నాయుడు మండల నాయకులు సూరి రెడ్డి స్థానిక నాయకులతో కలిసి టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ కట్ చేసి బాణ సంచాల పేల్చి మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గంధమనేని రాజశేఖర్ నాయుడు ,దొడ్ల హేమాద్రి, సూరి రెడ్డి , టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

వెదురు కుప్పం మనం న్యూస్ జనవరి 23 : వెదురుకుప్పం మండలం బొమ్మయ్య పల్లి పంచాయతీ దేవళంపేట గ్రామంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాములు శేషాద్రి కుమార్, సీనియర్ నాయకులు చిన్నం రెడ్డి, రాజగోపాల్ నాయుడు, భాష్యం సతీష్ నాయుడు బూత్ కన్వీనర్ బొగ్గుల పవన్ కుమార్, తిప్పినాయుడు పల్లి బూత్ కన్వీనర్ షణ్ముగం, లోకనాథ్ నాయుడు, వినోద్, శేఖర్, కిరణ్ రేణ, భద్రయ్య, మునికృష్ణ, ప్రతాప్, లవ్ కుమార్, శ్యాం కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు నియోజకవర్గం. అక్రమ కంచెను తొలగించాలని ఆదేశించిన ఎంపీడీవో.

బంగారుపాళ్యం జనవరి 23 (మనం న్యూస్.):బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో రహదారిని అక్రమంగా ఆక్రమించి నిర్మించిన కంచెను తొలగించాలని గురువారం ఎంపీడీవో శ్రీధర్ ఆదేశించారు. గత నెల రోజులుగా ఈ ఆక్రమణపై వివాదం కొనసాగుతుండగా గతంలో క్షేత్ర పరిశీలన జరిపిన ఎంపీడీవో నోటీసులు అందజేయడం జరిగింది. అనంతరం స్పందన లేకపోవడంతో మరోమారు రెవెన్యూ అధికారులతో కలిసి ఆక్రమణ ప్రదేశానికి చేరుకుని రహదారి ఆక్రమణలను తొలగించాలని,లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుని తామే తొలగిస్తామని హెచ్చరించడంతో కంచెను నిర్మించిన వారు అక్రమ కంచెను తొలగించడానికి అంగీకరించడం జరిగింది. కంచ నిర్మాణం చేసిన వారు పరిసర గృహస్తులు చెత్త దిబ్బలను వేస్తున్నట్లు ఫిర్యాదు చేసి, నిలువరించాలని ఎంపీడీవోను కోరడం జరిగింది.ఎంపీడీవో చెత్తను ఎక్కడపకిడితే అక్కడ వేయకూడదని గ్రామస్తులను కోరారు.దీంతో గత నెల రోజులుగా నడుస్తున్న రహదారి సమస్య పరిష్కరించడం జరిగింది. ఎంపీడీవో ఆదేశాల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఈఓపిఆర్డి,వీఆర్వో రూపేష్ పంచాయతీ కార్యదర్శి బాబు శరత్,గ్రామ సర్వేయర్ తేజ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు.

చౌడేపల్లి జనవరి 23 మనం న్యూస్: రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు గురువారం స్థానిక బస్టాండ్ సందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు బాణా సంచాలు పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు తాత దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తండ్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్షణాలను పునికి పుచ్చుకున్న నారా లోకేష్ పార్టీ బొలోపేతంతో పాటు కూటమి ప్రభుత్వంలో పలు సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికారని కొనియాడారు వీటన్నింటినీ మించి దేశంలోనే ఏ పార్టీ చేపట్టని విధంగా కోటి సభ్యత్వాల నమోదులో మంత్రి నారా లోకేష్ ప్రాముఖ్యత అధికంగా ఉందన్నారు రాబోయే కాలంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు తీస్తుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల రామచంద్రయ్య పూల చంద్రమౌళి విజయ భాస్కర్ రెడ్డి పవన్ కుమార్ బోయకొండ సుబ్బు కుమార్ రెడ్డి దొరస్వామి సోమశేఖర్ గిరి నాయుడు అధిక సంఖ్యలో కార్యకర్తల్లు పాల్గొన్నారు

శిలాఫలకం ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

గ్రామాలను అభివృద్ధి చేయండి కానీ అభివృద్ధికి సంబంధించిన పనులుకు సంబంధించిన శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం నీచమైన చర్య సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వెదురుకుప్పం మండలం తిప్పి నాయుడు పల్లి పంచాయితీ అభివృద్ధికి సంబంధించిన శిలాఫలకాన్ని బుధవారం రాత్రి గుర్తి తెలియని కొంతమంది వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది. గతంలో తిప్పినాయుడు పల్లి గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి సహకారంతో ఒక కోటి 11 లక్షల రూపాయలు గా ఎంతో సిసి రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. అలాగే గడపగడప కార్యక్రమం ద్వారా తిప్పి నాయుడు పల్లి దళితవాడలో 20 లక్షల రూపాయలు వ్యాయంతో సిసి రోడ్ ఏర్పాటు, జగనన్న కాలనీ, ప్రజల సౌకర్యార్థం తిరుపతి 49 కొత్తపల్లి మిట్ట రహదారి నుంచి 1.5 కిలోమీటర్ల దూరం వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి వీధి దీపాలకు సంబంధించిన విద్యుత్ తీగలను కొంతమంది వ్యక్తులు కట్ చేయడం జరిగింది. నేడు గత ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధి శిలాఫలకంలోనున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖచిత్రాన్ని ధ్వంసం చేయడం ఎంతవరకు న్యాయం అభివృద్ధితో పోటీ పడాలి తప్ప.... ఇలాంటి విధ్వంసాలకు పాల్పడే వారి వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు సూచించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో దళితులకు కేటాయించిన స్మశాన భూమి నేడు కొంతమంది అక్రమాలు ఆక్రమించుకొని ఉన్నారని. ఆ స్మశాన భూమిని సర్వే చేయించి తిప్పినాయుడు పల్లి దళితవాడ గ్రామానికి కేటాయించవలసిందిగా డిమాండ్ గ్రామస్తులు చేశారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్ గారు మీ పేరు చెప్పి విధ్వంసానికి పాల్పడే వారిపై నిగా ఉంచి కఠినంగా శిక్షించాలని, వారు చేసే తప్పులు, దౌర్జన్యాలు అరికట్టాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నీ మీడియా ద్వారా కోరారు.

చిత్తూరు ఎంపీ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు...

కేక్ కట్ చేసి లోకేష్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి శ్రేణులు, ఎంపీ కార్యాలయం సిబ్బంది

చిత్తూరు : చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచన మేరకు..., తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను చిత్తూరు ఎంపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన తెలుగు తమ్ముళ్లు, ఎంపీ కార్యాలయం సిబ్బంది.., రాష్ట్ర ఐటీ అండ్ విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాటలో నడుస్తూ.., తండ్రికి తగ్గ తనయుడుగా.., రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న లోకేష్ బాబు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరిన్ని జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తరఫున మరొక్కసారి వారంతా లోకేష్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు టిడిపి జిల్లా కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కాజూరు శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నేత రాజశేఖర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కాజూరు రాజేష్, గల్లా రమేష్, శోభన్ బాబు, జిలాని, రాకేష్, బ్రహ్మయ్య, ఎంపీ కార్యాలయం సిబ్బంది మహేష్, గాంధీ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ఆదేశాల మేరకు తపోవనం పాఠశాలలో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

చిత్తూరు :చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారి ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నేత కాజూరు బాలాజీ నేతృత్వంలో చిత్తూరు తపోవనం పాఠశాలలో రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారి పుట్టినరోజు వేడుకలను విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాద రావు గారి తరఫున విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయగా.., తెలుగుదేశం పార్టీ నేత కాజూరు బాలాజీ ఆధ్వర్యంలో ఆయన తమ్ముడు కాజూరు రాజేష్ నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తపోవనం పాఠశాల నిర్వాహకులు వీర రాఘవ నాయుడు, చిత్తూరు పార్లమెంటు టిడిపి జిల్లా కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కాజూరు శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నేత రాజశేఖర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గల్లా రమేష్, శోభన్ బాబు, జిలాని, రాకేష్, బ్రహ్మయ్య, ఎంపీ కార్యాలయం సిబ్బంది మహేష్, గాంధీ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు జన్మదిన వేడుకలు

బంగారుపాలెం.తవణంపల్లి జనవరి 23 మనం న్యూసన్యూస్ తవణంపల్లి మండల కేంద్రం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగలం పాదయాత్ర ద్వారా రాష్ట్ర సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు తవణంపల్లిలో ఘనంగా జరిగాయితవణంపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి అన్నదానం చేసిన తెలుగుదేశంపార్టీ నాయకులుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాజి జెడ్పీటీసి సభ్యులు శ్రీ వెంకటేశ్వర చౌదరిమండలంతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్ మాజిజెడ్పీటీసీకోదండయ్య క్లస్టర్ ఇంచార్జ్ సునిల్ కుమార్ నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఏకాంబరం నాయుడు సర్పంచ్ ప్రవీణ్ రాష్ట్ర తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ శరవణ కుమార్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వినాయక మాజీ తెలుగు యువత మండల అధ్యక్షులు కిరణ్ పార్లమెంట్ బిసి సెల్ కార్యదర్శి పట్నం గోపి యాదవ్ పట్నం మిద్దింటి భాస్కర్ రెడ్డి లవ కుమార్ జగదీష్ రెడ్డి పవన్ నియోజకవర్గ ఐటీ వింగ్ గురజాల జగదీష్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ మండల రైతు అధ్యక్షులు సతీష్ మండల ఉపాధ్యక్షులు నటరాజ కార్యదర్శి జయప్రకాష్ నాయుడు జగదీష్ పార్లమెంట్ రైతు కార్యదర్శి జయపల్ పార్టీ నాయకులు అరగొండ రఘు నిరంజన్ రెడ్డి నాని షబీర్ టీచర్ వెంకటస్వామి దాము మొదలపల్లి మనోహర్ నాయుడు రెడ్డప్ప నాయుడు రాము సుభాష్ నాయుడు చిన్నబ్బ నాయుడు ధనుంజయ నాయుడు మిట్టపల్లి మునిరత్నం శ్రీధర్ రవి యూనిట్ ఇంచార్జ్ రఘు బూత్ కమిటీ అధ్యక్షులు కిషోర్ జ్యోతి గోవిందయ్య రవి మునీంద్రా మురళి మత్యం రెడ్డప్ప రెడ్డి ఆర్మగం ముత్తరపల్లి వినాయక పార్థసారథి చెర్లోపల్లి వినాయక పార్టీబస్ వెంగంపల్లి లోక భాస్కర్ రెడ్డి దినకర్ తవణంపల్లి ఉప సర్పంచ్ మణి మహేష్ రామస్వామి ఎం ఆర్ వెంకటేష్ పూర్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బిఅవేర్ హెల్త్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ వారు పీ.హెచ్.సీ కి రూ.2 లక్షలు విలువ చేసే అత్యాధునిక వైద్య పరికరాలు వితరణ

ఐరాల జనవరి 23 మనం న్యూస్. మండలంలోని కాణిపాకం .ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యసేవలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాదుకు చెందిన అవేర్ గ్రూప్ (అవేర్ హెల్త్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్) చైర్మన్ మాధవన్ జీ , ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. వరుణ్ పిలుపునిచ్చారు.బుధవారం హైదరాబాద్ కి చెందిన అవేర్ హెల్త్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్.బీ.ఐ వారి సహకారముతో చిత్తూరు జిల్లా ఐరాల మండలంకాణిపాకం పీహెచ్సీ కి హైడ్రాలిక్ బెడ్ కాట్ 2వెయిటింగ్ చైర్స్ 5వాటర్ పురిఫైర్ 1%ఖ్ఘఅఅఅస్త్ర ఎజూ ఘజూజూఘుఖ్ఖ్బం 4%మెటల్ ఏర్ కూలర్ 2సోలార్ లైట్ 2నీలకమల్ చైర్స్ 20, రెండు లక్షలు రూపాయల విలువ చేసే అత్యాధునిక వైద్య పరికరాలు అందజేశారు.

పశు ఆరోగ్య శిబిరానికి విశేషా స్పందన

వి కోట జనవరి 23 మనం న్యూస్: వి.కోట కృష్ణాపురం పంచాయతీ లోని యడగురికి గ్రామం,పాముగానీపల్లి పంచాయతీ గుమ్మిరెడిపల్లి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం గురువారం ఏర్పాటు చేశారు .పశు ఆరోగ్య శిబిరాలో పాడి పశువులకు ఈగలు,పిడుదుల మందులతో పాటు నట్టాల నివారణ మందులను పంపిణీ చేశారు.పశువుల వ్యాధులకు చికిత్స,గర్భకోశ వ్యాధులకు చికిత్సలు వ్యాధి నివారణ టీకాలు చూలు నిర్ధారణ పరీక్షలో చేశారు.ఎడి.శ్రీనివాసులు మాట్లాడుతూ పాడి రైతులు పశువులకు వ్యాధి బారిన పాడకుండా పశు షేడ్ల శుభ్రత,సీజనల్ టీకాలు,పొదుగు వాపు వ్యాధి నివారణ,ఆరోగ్య వంతమైన పశు పోషణ పై పాడిరైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రూపకుమార్ రాజు,జగన్నాథ్ రెడ్డి,శంకర్ రెడ్డి కృష్ణాపురం రైతు సేవాకేంద్రం పశు సహాయకురాలు నౌనిహార్,జావిడ్,సమిఉల్లా పశు వైద్య సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

బంగారు పాల్యం.యాదమరిలో ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు..

మండల పార్టీ అధ్యక్షులు జయప్రకాష్. మండల పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో.

బంగారుపాళ్యం జనవరి 23. మనం న్యూస్: పూతలపట్టు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు. బంగారుపాలెం మండలంలోని బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పి జయప్రకాష్. పార్టీ నాయకులు పంచాయితీ సర్పంచ్ సంఘం అధ్యక్షులు కోకో ప్రకాష్, జెసిపి శివ. తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు లోకనాథ్ నాయుడు. మాజీ సింగర్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్. రాధాకృష్ణ(. కవి) చంద్రశేఖర్. పరుగు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి లోకేష్ బాబు. తీసుకొనిజన్మదిన వేడుకలను నియోజకవర్గంలో జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలను పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారి ఆధ్వర్యంలో యాదమరి మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం వద్ద జరిపారు. ఈ వేడుకల్లో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సమక్షంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు భారీ కేక్ ను కట్ చేసి ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ నారా లోకేష్ గారి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు మాట్లాడుతూ.. నారా లోకేష్ పార్టీకి సేవలందిస్తూ యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. యువగళం పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల అభిమానాలు దక్కించుకున్నారని, పార్టీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు నారా లోకేష్ చేసిన కృషి మరువలేనిదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి అమరనాథ్ నాయుడు, జిల్లా కార్యదర్శి హేమగిరి చిట్టి, క్లస్టర్ ఇంఛార్జ్ వి.చిత్ర నాయుడు, పారిశ్రామిక వేత్త నిత్యానంద మరియు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కారం - 2025 అవార్డు బహుకరణ

యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏఆర్. సురేష్‌కు

మదనపల్లి, జనవరి 23, మనం న్యూస్ : భాస్కరా ఆడిటోరియం (బిఎం బిర్లా సైన్స్ సెంటర్) నాంపల్లి, హైదరాబాద్‌లో మాస్టర్ కేశవ కరాటే అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు - 2025. కరాటే రంగంలో విశిష్ట సేవలందించిన మాస్టర్స్, కరాటేలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి వారి ప్రతిభకు నిదర్శనంగా అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలను అందించే కార్యక్రమం జరిగినది. సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అలాగే కరాటే రంగంలో విశిష్ట సేవలందించిన మదనపల్లెకు చెందిన యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్ సురేష్ కు ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు-2025 అందజేశారు. యూత్ కరాటే క్లబ్ చెందిన విద్యార్థులకు ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు - 2025 ను షేక్. కాలేషా మస్తాన్, డి.ఏ. హేమంష్, ఎన్. ప్రీతం తేజ్ అవార్డు అందుకున్నారు.

ఈ సందర్భంగా కేశవ్ కరాటే అకాడమీ ప్రెసిడెంట్ కేశవ్ గౌడ్ మాట్లాడుతూ పట్టణము లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మరోవైపు కరాటేని వృత్తిగా ఎంచుకుని జీవనం సాగించే తోటి మాస్టర్ల ఇబ్బందులలో వుంటే వారికి ఆర్థిక సాయం చేయడంలో డాక్టర్ ఏ.ఆర్. సురేష్ కు సాటి ఎవరు లేరు అన్ని -కరాటే మెడల్స్ సాధనకు ఏకైక శిక్షకుడు డాక్టర్ ఏ.ఆర్. సురేష్ అని కొనియాడారు. ఈ సందర్భంగా యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్. సురేష్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ మార్సల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు నాకు రావడం ఎంతో ఆనందంగా ఉందని తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ అవార్డు రావడానికి కారణంమైనా కరాటే కుటుంబ సభ్యులకు, కరాటే గురువులుకు, కరాటే విద్యార్థులు వారి తల్లిదండ్రులుకు కృతజ్ఞతలు తెలిపారు. కరాటేలో విశేష కృషి చేస్తున్న డాక్టర్ ఏ.ఆర్.సురేష్ కు అవార్డు రావడం పట్ల పట్టణంలోని పలువురు ప్రముఖులు, కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

ఈ అవార్డు ఫంక్షన్ కార్యక్రమానికి శ్రీలంక, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, లండన్, సౌదీ అరేబియా తదితర దేశాల నుండే కాకుండా దేశంలోని దాదాపు 12 రాష్ట్రాల మాస్టర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్ పై వర్క్ షాప్

కురబలకోట, జనవరి 23, మనం న్యూస్ :అంగల్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు %జుఽబఅఌ - ×దీవీ% సంయుక్త ఆధ్వర్యంలో బీటెక్ రెండు మరియు మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్ పై వర్క్ షాప్ నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి తెలిపారు

ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య వక్తగా శ్రీ. అశ్విన్ కుమార్ పాల్గొన్నారు. %ూ×% రంగంలో విశేష అనుభవం కలిగిన అశ్విన్ కుమార్, ప్రస్తుత యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది అనేక రంగాలలో విప్లవాత్మక మార్పులను తెచ్చిందని, రాబోయే రోజుల్లో %ూ×%, మిషిన్ లెర్నింగ్ మరియు డీప్ లెర్నింగ్ వంటి టెక్నాలజీలు ప్రపంచాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన ఉపకరణాలుగా నిలుస్తాయని తెలిపారు.విద్యార్థులకు %ూ×% అంటే ఏమిటి, దాని పునాదులు, ప్రాముఖ్యత, మరియు పరిశ్రమల్లో దాని ఉపయోగాలను వివరించి,డేటా అనాలిటిక్స్, మోడల్స్ నిర్మాణం, మరియు డేటా ప్రాసెసింగ్ ప్రాథమిక అంశాలను ప్రాక్టికల్ డెమో ద్వారా అందించారు.ఏఐ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు, ప్రస్తుత పరిశ్రమ అవసరాలు, మరియు తగిన సర్టిఫికేషన్ల ప్రాముఖ్యత గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి మాట్లాడుతూ, "నేటి విద్యార్థులు రాబోయే టెక్నాలజీ ఆధారిత ప్రపంచానికి సిద్ధంగా ఉండాలి. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో నైపుణ్యాల పెంపుదలతో పాటు వారి భవిష్యత్ కు దారిదీపాలుగా నిలుస్తాయి" అని తెలిపారు,ఈ కార్యక్రమం లో అశ్విన్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి, సిఎస్సి హెచ్ ఓ డి డా. వసంత్ సెల్వ కుమార్, ప్లేసెమెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

ముగ్గురు అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్స్ అరెస్ట్

చేసి వారి వద్ద నుండి 4.5 కోట్ల విలువ గల సుమారు 7టన్నుల ఎర్రచందన%శీ% దుంగలు మరియు ఒక కంటైనర్ లారి ని స్వాధీనము చేసుకున్న తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు పోలీసులు.

చిత్తూరు జిల్లా, గుడిపాల మండలం, చిత్తూరు %-% వేలూరు రోడ్డు పానాటూర్ సమీపం గల అండర్ బ్రిడ్జ్ వద్ద ఆకస్మిక వాహన తనిఖీ లో భారీ మొత్తం లో ఎర్రచందనం దుంగలు పట్టుకున్న తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు పోలీసులు.

ముగ్గురు అంతర రాష్ట్ర ఎర్రచందనము స్మగ్లర్స్ అరెస్ట్

సుమారు రూ. 4.5 కోట్ల విలువ గల 413 ఎర్రచందనం దుంగలు, బరువు సుమారు 7 టన్నులు మరియు ఒక అశోక్ లైలాండ్ కంటైనర్ లారీ స్వాధీనం.

కేసు వివరాలు:తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు హెడ్ శ్రీ %ూ%. సుబ్బారాయుడు %ప్రూ%, వారి సూచనలమేరకు %ప్రూ% శ్రీ పీ.శ్రీనివాస్ వారి పర్యవేక్షణలో టాస్క్ ఫోర్సు సిబ్బంది కి రాబడిన సమాచారం మేరకు నిన్నటి దినం అనగా 22.01.2025 తేది మధ్యానం చిత్తూరు జిల్లా, గుడిపాల మండలం, చిత్తూరు %-% వేలూరు రోడ్డు పనాటురు సమీపమునగల అండర్ బ్రిడ్జ్ సమీపమున ఎర్రచందన అక్రమ రవాణా నివారణ లో భాగం గా రెడ్ శా%శీ%డర్ టాస్క్ ఫోర్సు వారు వాహనాలు తనిఖీ చేస్తుండగా కంటైనర్ లారీని కొద్ది దూరము లో ఆపి సదరు వాహనము నుండి ముగ్గురు వ్యక్తులు క్రిందకు దిగి పారిపోవుటకు ప్రయత్నము చేయగా టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని పట్టుకొని, కంటైనర్ వాహనం ను తనికీ చేయగా అందులో అక్రమం గా లోడు చేయబడిన ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించడమైనది. పట్టుబడిన ముగ్గురు ముద్దాయి లను విచారించగా తమిళనాడు రాష్ట్రం సేలం సమీపమున గల గోడౌన్ నుండి రెడ్ శా%శీ%డర్ లాగ్స్ అస్సాం కు అక్రమం గా తరలిస్తున్నట్టు తేలింది. పట్టుబడిన వారి లో ఒకరు తమిళనాడు రాష్ట్రం చెన్నై కు చెందిన నరేంద్ర కుమార్ ఏ మణి, అస్సాం కు చెందిన బినోయ్ కుమార్ భగత్ మరియు రాజస్తాన్ కు చెందిన విజయ్ జోషి, గా గుర్తించి వారి ఈ కేసు లో అరెస్ట్ చేయడమైనది.

ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పట్టుబడిన ఎర్రచందనం విలువ సుమారు 4.5 కోట్ల ఉంటుందని అంచనా. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు సిబ్బందిని టాస్క్ ఫోర్సు హెడ్ శ్రీ %ూ%. సుబ్బారాయుడు గారు అభినందించారు.ఈ ఆపరేషన్ నందు పాల్గొన్న అధికారులు మరియు సిబ్బందికి రివార్డులు ప్రకటించడమైనది.

మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

శ్రీకాళహస్తి ప్రతినిధి జనవరి 23 మనం న్యూస్: యువనేత జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శ యువ గళం పాదయాత్ర స్ఫూర్తి దాత రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండల కేంద్రం లోని కూడలి వద్ద రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు లోకేష్ కి తెలియజేయడం జరిగింది తెలుగుదేశం పార్టీ జెండాల రెపరెపలాడించుతూ తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి అంటూ లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జయ జయ ద్వానాల మధ్య లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు అని నినాదాలు చేశారు ఆ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ యువ నేత నారా లోకేష్ కార్యకర్తల అభివృద్ధి కోసం నిరంతరం తపన పడే నాయకులు ఆనాడు వైసిపి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకోవడం కోసం సుదీర్ఘమైనటువంటి యువ గళం పేరుతో పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు నష్టాలు తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే వాటన్నింటికి తీర్చే దాంట్లో భాగంగా కృషి చేస్తున్న నిదర్శనమే వారు విద్యాశాఖ మంత్రిగా ఉండి 45 వేల స్కూళ్లలో విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించిన దాంట్లో భాగంగా పేరెంట్స్ మరియు ఉపాధ్యాయ విద్యార్థులను మిళితం చేసి ఒకేరోజు పేరెంట్స్ డే నిర్వహించడం జరిగింది అన్నారు అదేవిధంగా ఉద్యోగ కల్పన భాగంగా మెగా డీఎస్సీ ని తీసుకురావడం జరిగిందన్నారు పెట్టుబడుల ఆకర్షించే దాంట్లో భాగంగా యువత ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యముతో పనిచేస్తున్న నిరసనమే వారు వేలాది కోట్ల రూపాయల పెట్టుబడులను మన రాష్ట్రంలో తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నారని దాని కోసం నిరంతరం కృషి చేస్తున్నారని దానికి నిదర్శనమే గత మూడు రోజులుగా దావోస్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు పాల్గొని కలిసి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారు దానికి నిదర్శనము ఈనాడు మనం చూస్తున్నామన్నారు అటువంటి దురదృష్టం కలిగినటువంటి నారా లోకేష్ కి ఆ యొక్క కాళహస్తి ఈశ్వరుడు జ్ఞాన ప్రసూనాంబ ఆశీస్సులు నుండి కలియుగ వైకుంఠ నాదుడైన వెంకటేశ్వర స్వామి దీవెనలు దీవెనలు ఉండాలని మరెన్నో జన్మదినాలు వారు జరుపుకోవాలని ప్రార్థిస్తున్నామని గురువారెడ్డి అన్నారు అనంతరం పార్టీ నాయకులు ఏర్పేడు లోని డేవిడ్ లెప్రసీరీస్ ఆసుపత్రి నందు హెచ్ఐవి లెప్రసీ వ్యాధిగ్రస్తులకు లోకేష్ జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు మండల పార్టీ అధ్యక్షులు ఎన్ పున్నారావు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ మండల ఎక్స్ వైస్ ఎంపీపీ మురుగన్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి పార్లమెంట్ ఎస్సీ అధికార ప్రతినిధి రమణయ్య మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య పార్టీ నాయకులు శ్రీనివాసులు నిరంజన్ సి గోపాల్ రెడ్డి కైలాసం గోపాల్ రెడ్డి కె.వి రమణ బి రమణయ్య యాదవ్ సుబ్బరామిరెడ్డి వెంకటయ్య సుబ్రమణ్యం రెడ్డి వరదప్ప నాయుడు బాబు సోము హరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బిజెపి నాయకులను, టిటిడి బోర్డు మెంబర్ తో భేటీ

తిరుపతి జనవరి 24 మనం న్యూస్: బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ ఎన్నికైన తర్వాత పలువురుతో మర్యాదపూర్వక భేటీ అయ్యారు. భారతీయ జనతా పార్టీ జాయింట్ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షుడు, గతంలో సీనియర్ నాయకులు గాలి ధనంజయనాయుడు ని కలసి ఆరోగ్య క్షేమంగా తెలుసుకున్నారు. 30 సంవత్సరాల క్రితం విద్యార్థి సంఘం నాయకుడిగా ఉన్నప్పుడు వామపక్ష విద్యార్థి సంఘాలతో సిద్ధాంతపరమైన ఘర్షణల సందర్భాల్లో జరిగిన పోలీసు కేసులు, అరెస్టులు మరియు ఇతర సంఘటనల గురించి అనేక జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాము.జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా నా బాధ్యతల్లో విజయవంతం కావాలని ధనంజయనాయుడు ఆశీర్వదించారని తెలిపారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి గారిని కలుసుకుని అభినందనలు స్వీకరించాము మరియు పార్టీ వ్యవహారాల గురించి చర్చించామని బిజెపి తెలుగు జిల్లా అధ్యక్షుడు సామాజిక శ్రీనివాస్ తెలిపారు.